| | |
|---|---|
| ع అ / ذ ز జ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ث త్స / ظ జ్వ | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

## 96. అల్ అలఖ్ — సూరతుల్ అలక్ — 96 سُورَةُ العَلَقِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 (ఓ ముహమ్మద్-సఅసం!) చదువు, సృష్టించిన నీ ప్రభువు పేరుతో. | ఇఖ్రత్ బిస్మి రబ్బికల్లజీ ఖలక్ (1) | اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِيْ خَلَقَ ۚ ① |
| 2 ఆయన మనిషిని నెత్తుటి ముద్దతో సృష్టించాడు. | ఖలకల్ ఇన్సాన మిన్ అలక్ (2) | خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ۚ ② |
| 3 నువ్వు చదువుతూ పో. నీ ప్రభువు దయాశీలి. | ఇఖ్రత్ వ రబ్బుకల్ అక్రమ్ (3) | اِقْرَاْ وَرَبُّكَ الْاَكْرَمُ ۙ ③ |
| 4 ఆయన కలం ద్వారా (జ్ఞాన) బోధ చేశాడు. | అల్లజీ అల్లమ బిల్ కలమ్ (4) | الَّذِيْ عَلَّمَ بِالْقَلَمِ ۙ ④ |
| 5 ఆయన మనిషికి, అతడు ఎరుగని దానిని నేర్పాడు. | అల్లమల్ ఇన్సాన మా లమ్ యఅ్లమ్ (5) | عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ۗ ⑤ |
| 6 అది కాదు. అసలు విషయం ఏమిటంటే మానవుడు హద్దుమీరి పోతున్నాడు. | కల్లా ఇన్నల్ ఇన్సాన ల యత్గా (6) | كَلَّآ اِنَّ الْاِنْسَانَ لَيَطْغٰىٓ ۙ ⑥ |
| 7 ఎందుకంటే, తనకు ఎవరి అవసరమూ లేదన్న భావన అతని కుంది. | అర్ రఆహు స్తగ్నా (7) | اَنْ رَّاٰهُ اسْتَغْنٰى ۗ ⑦ |
| 8 నిశ్చయంగా (అందరూ) మరలి పోవలసింది నీ ప్రభువు వైపే. | ఇన్న ఇలా రబ్బికర్ రుజ్ఆ (8) | اِنَّ اِلٰى رَبِّكَ الرُّجْعٰى ۗ ⑧ |
| 9 అడ్డుతగిలేవాడిని నీవు చూశావా? | అ రఐత ల్లజీ యన్హా (9) | اَرَءَيْتَ الَّذِيْ يَنْهٰى ۙ ⑨ |
| 10 ఒక దాసుణ్ణి, అతను నమాజు చేస్తుండగా (అడ్డుకున్నాడు). | అబ్దన్ ఇజా స్వల్లా (10) | عَبْدًا اِذَا صَلّٰى ۗ ⑩ |
| 11 ఇదిగో చూడు! ఒకవేళ అతను గనక సన్మార్గాన ఉంటే.... | అ రఐత ఇన్ కాన అలల్ హుదా (11) | اَرَءَيْتَ اِنْ كَانَ عَلَى الْهُدٰٓى ۙ ⑪ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గ్గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ్గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 12 లేదా అతను భయభక్తులను గురించి ఆజ్ఞాపిస్తూ ఉన్నట్లయితే.... (అతని గురించి నీ ఉద్దేశం ఏమిటి?) | అవ్ అమర బి త్తక్వా (12) | اَوۡ اَمَرَ بِالتَّقۡوٰی ﴿١٢﴾ |
| 13 ఇదిగో చూడు! వాడేమో ధిక్కార వైఖరిని అవలంబిస్తూ, ముఖం త్రిప్పుకుని పోతుంటే.... (వాడి గురించి నీ అభిప్రాయం ఏమిటి)? | అ రఐత ఇన్( కజ్జబ వ తవల్లా (13) | اَرَءَیۡتَ اِنۡ کَذَّبَ وَ تَوَلّٰی ﴿١٣﴾ |
| 14 ఏమిటి, అల్లాహ్ తనను గమనిస్తున్నాడన్న విషయం అతనికి తెలియదా? | అ లమ్ యఌలమ్ బి అన్నల్లాహ యరా (14) | اَلَمۡ یَعۡلَمۡ بِاَنَّ اللّٰہَ یَرٰی ﴿١٤﴾ |
| 15 కానేకాదు. ఒకవేళ వాడు గనక (తన వ్యతిరేక ధోరణిని) మానుకోక పోతే మేము వాడి నుదుటి జుత్తును పట్టి ఈడుస్తాము. | కల్లా ల ఇల్ లమ్ యన్(తహి ల నస్ఫఅమ్( బి న్నాస్వియహ్ (15) | کَلَّا لَئِنۡ لَّمۡ یَنۡتَہِ ۬ۙ لَنَسۡفَعًۢا بِالنَّاصِیَۃِ ﴿١٥﴾ |
| 16 అబద్ధాలతో, దురంతాలతో కూడుకున్న (వాడి)నుదుటి జుత్తును! | నాస్వియతిన్( కాజిబతిన్ ఖాత్విఅహ్ (16) | نَاصِیَۃٍ کَاذِبَۃٍ خَاطِئَۃٍ ﴿١٦﴾ |
| 17 (కావాలంటే) వాడు తన సలహా మండలి సభ్యులను (సహాయార్థం) పిలుచుకోవచ్చు. | ఫల్ యద్ఉ నాదియహ్ (17) | فَلۡیَدۡعُ نَادِیَہٗ ﴿١٧﴾ |
| 18 మేము కూడా (నరక) భటులను పిలుస్తాము. | స నద్ఉ జ్జబానియహ్ (18) | سَنَدۡعُ الزَّبَانِیَۃَ ﴿١٨﴾ |
| 19 తస్మాత్ జాగ్రత్త! నువ్వు వాడి మాట వినకు. (నీ ప్రభువు సన్నిధిలో) సాష్టాంగపడి, సామీప్యం పొందు. | కల్లా లా తుత్విఅ్హు వస్జుద్ వక్తరిబ్ (19) (ఆయతె సజ్దహ్) | کَلَّا ؕ لَا تُطِعۡہُ وَ اسۡجُدۡ وَ اقۡتَرِبۡ ﴿١٩﴾ |